జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 2 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 4




# కల్లూరు డివిజన్లో విద్యాశాఖ సమీక్ష

- పెండింగ్ కేసుల పరిష్కారానికి సబ్ కలెక్టర్ ఆదేశాలు



**కల్లూరు ఏప్రిల్ 01: ప్రజా జ్యోతి** కల్లూరు డివిజన్లోని మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా ఈ సి ఆర్ స్థితి విద్యార్థుల ఎల్ ఆర్ బి డి వివరాలు, కుల ధ్రువపత్రాల జారీ వంటి అంశాలపై సమీక్షించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన ధ్రువపత్రాల జారీ వేగవంతం చేయాలని విద్యాసేవలను మెరుగుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారుల పనితీరును సమీక్షించి, అన్ని అంశాలలో పురోగతికి తగిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు.



# 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రణాళిక

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం
- రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రబీ (యాసంగి) సీజన్ 2025-26 నందు ఖమ్మం జిల్లాలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ★ రబీ సీజన్ 2025-26 లో ఖమ్మం జిల్లా పరిధిలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉంటుందని, రైస్ మిల్లర్లు కనీసం లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దింపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి గన్ని సంచుల సేకరణ సమయంలో చెక్ చేసి నాణ్యత అంశం సర్టిఫై చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. మిల్ పాయింట్ వద్దే గన్ని సంచుల నాణ్యత పరిశీలన ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం రవాణా సంబంధించి పెండింగ్ బకాయిల బిల్లు సమర్పించడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక పరిపుష్టే కాంగ్రెస్ లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి

- 230కోట్ల మహిళలుకు మహాలక్ష్మి పథకం ఉపయోగం




**సత్తుపల్లి ఏప్రియల్ 01(ప్రజా జ్యోతి)** మహిళలు ఆర్థికంగా పరిపుష్టిగా,అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం ఏప్రిల్ 1వ తేదీ నాటికి ఆర్టీసీకి రూ.10వేల కోట్ల రూపాయలు చార్జీలను చెల్లించామని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో పదివేల కోట్లు చెల్లించిన సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆమె హాజరైనారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి,48 గంటల్లోపు మహాలక్ష్మి పథకాన్ని మాట ఇచ్చిన ప్రకారం,అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. మహిళల పట్ల మక్కువతో గృహజ్యోతి,సోలార్ పవర్ ప్లాంట్,రేషన్ కార్డులు,సన్న బియ్యం,అమ్మ ఆదర్శ పథకం, ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు మహిళలకు మాత్రమే అందిస్తే,వారు ఆర్థికంగా

మిగతా 2 లో...

# అర్ధరాత్రి దొంగల భీభత్సవం...!

- ఇంట్లో చోరబడి.... సొత్తు చోరీ చేసి.. పారిపోతుండుగా పట్టుకున్న బాధిత కుటుంబం. పోలీసులకు అప్పగించిన వైనం....



**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :** దొంగల బీభత్సవంతో ఒక్కసారిగా మండలం ఉలిక్కిపడింది...అర్ధరాత్రి ఇంట్లో చోరబడి.. సొత్తు 'చోరీ చేసి పారిపోతుండుగా. . . బాధిత కుటుంబం ధైర్యం చేసి... దొంగల ముఠా లో ఇద్దరు ను పట్టుకున్నారు... మరో ఇద్దరు పారిపోయారు...బాధితుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి లో మంగళవారం అర్ధరాత్రి దొంగలు భీభతవ్సం సృష్టించారు. గ్రామానికి చెందిన మల్లెల బ్రహ్మాచారి కుటుంబం ఇంటి బయట నిద్రిస్తున్నారు.అర్ధరాత్రి తరువాత నలుగురు దొంగలు ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహించారు. ఇందులో ఇద్దరు

మిగతా 2 లో...

# మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి తీరు పై విచారణ..

- అధికారులు...సిబ్బందితో లిఖితపూర్వక అభిప్రాయాలు.
- రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు నివేదికను అందిస్తాం..మార్కెటింగ్ డీయం.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి పంతులు పై జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఆలీమ్ బుధవారం విచారణ చేపట్టారు. శనివారం మద్యం మత్తులో విధులకు హజరైన కార్యదర్శి పంతులు వ్యవహారం పై సమగ్ర విచారణ చేపట్టారు. మార్కెట్ కార్యదర్శి, సూపర్వైజర్ లతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విధంగా జూనియర్ మార్కెట్ సూపర్వైజర్స్. కార్యాలయం సిబ్బందిలను విడి విడిగా పిలిచివారి అభిప్రాయాలను సేకరించారు. కార్యాలయంకు తరుచూ మద్యం సేవించి వస్తారా..లేక కార్యాలయంలోనే మద్యం -సేవిస్తాడా....

మిగతా 2 లో...

## మహిళల ఆర్థిక పరిపుష్టే కాంగ్రెస్ లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి... )

ఉంటారన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి పథకాలను మహిళలకు అందించిందని అన్నారు. ఆర్టీసీ బస్సులు కొరతగా ఉందంటే 115 బస్సులను అందించామని, సత్తుపల్లి ఆర్టీసీ డిపో అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు చేపిస్తామని, మహాలక్ష్మి పథకం వలన చిరుద్యోగులకు,షాపులలో పనిచేసే వారికి,ప్రయాణం చేసే వారికి ఎంతగానో దోహదపడుతుందని, ఒక్కొక్క కుటుంబానికి మూడు నుండి నాలుగు వేలు ఆదా అవుతున్నాయని, దీని ద్వారా ఆర్థిక అభివృద్ధి పెరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళా మణులకు ఆమె ఆధ్వర్యంలో సత్కారాలు చేసి,బహుమతులు అందజేశారు. అనంతరం ఆర్టీసీ డిఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ ఉంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతగా ఉందని, దీని ద్వారా సత్తుపల్లి ఆర్టీసీ డిపో రూ.. 84 కోట్ల రూపాయల ఆదాయ మార్గంలోకి వచ్చిందని, బస్సులు కూడా పెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వార్డ్ కౌన్సిలర్లు విరివాడ అపర్ణ, దూదిపాల రాంబాబు, జగన్నాథం శ్రీను, ఉప్పు నాగమణి, నసీమా షరీఫ్,ఆర్టీసీ ఆనంద్,కందిబండ సంధ్యారాణి,కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు తదితరులు ఉన్నారు.

## మార్కెట్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి తీరు పై విచారణ..

(మొదటి పేజీ తరువాయి... )

ఏవరి వద్ద నుంచైనా డబ్బులు వసూలు చేస్తారా...సిబ్బంది పట్ల ఆయన తీరు ఎలా ఉంటుంది. ఆఫీస్ కు సమయపాలన పాటిస్తున్నాడా... ఇలా పలు విషయాలకు సంబంధించి అందరిని వివరాలు అడిగి వారి అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తీసుకున్నారు. అదే విధంగా చెక్పోస్టు సిబ్బంది...ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారు...దాదాపు మూడు గంటల పాటు సమగ్ర విచారణ చేపట్టారు. కార్యాలయం లో సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవటం... జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవటం...కార్యాలయం లో వర్గపోరు తీవ్రంగా నడుస్తుంది. కనీసం పాలకవర్గం కూడ పట్టించుకోకపోవటం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయం పై మార్కెటింగ్ డీయం ఏం.ఏ.ఆలీమ్ ను వివరణ కోరగా.....మద్యం సేవించి కార్యాలయం కు వచ్చిన ఘటన పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టాం. అధికారులను, సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకున్నారు. నివేదికను రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## అర్ధరాత్రి దొంగల భీభత్సవం...!

(మొదటి పేజీ తరువాయి... )

దొంగలు మంచం కింద నుంచి దూరి ఇంట్లో చోరబడి వెండి...బంగారం చెవి దిద్దులు, సెల్ఫోన్ ను చోరీ చేశారు. అంతటి తో ఆగకుండా పక్కనే ఉన్న సీతా రామయ్య ఇంట్లోకి చొరబడి బీరువా తీస్తుండుగా ..అలికిడి కి బ్రహ్మాచారి నిద్ర నుంచి లేచి చూసే సరికి దొంగలు కనిపించారు. భయంతో కేకలు వేయటంతో స్థానికులు మేల్కోని పరుగులు తీసి దొంగల వెంటపడ్డారు. నలుగురులో ఇరువురు దొరకకగా..మరో ఇద్దరు పరారయ్యారు..ఇరువురు స్థానిక పోలీసులకు అప్పగించారు. దొంగలు స్థానికులా...లేక అంతరాష్ట్ర ముఠా నా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారం రోజుల క్రితమే స్థానిక దేవాలయంలో చోరబడి అభరణాలు చోరీ చేసిన ఘటన మరవకముందే దొంగల ముఠా గ్రామంలో ఆలజడి సృష్టించటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పోలీసులు గస్తీ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు క్రిష్ణార్జునరావు


**కల్లూరు ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకు వచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి అని కల్లూరు లో సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసనకార్యక్రమంలో మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం లో వున్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు రావడం దారుణమని అన్నారు. ఎనిమిది గంటల పని దినాలు రద్దు చేసి కార్మికులకు పన్నెండు గంటల పని చేయించేందుకు పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులవద్ద తమ హక్కులకోసం బిక్షం ఎత్తుకొనెలా కుట్రలు చేస్తున్నారని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సంఘటితంగా పోరాటాలు చేయాలని తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ రంగం కార్మికులు ,మోర్తాల పిచ్చి రెడ్డి, షేక్ మహబూబ్, ఉప్పు నరసింహారావు, జానీ, ఖమ్మంపాటి బాలస్వామి, వేల్పుల రవి ఏసుబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఒకే నెలలో ముగ్గురు పేషెంట్లకు గర్భసంచిలోన గడ్డలను తొలగించిన గైకాలజిస్ట్ డాక్టర్ కోమ్మిని స్వర్ణకుమారి

- రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాలలో మరో వైద్య అద్భుతం
- నిరుపేదలకు వరంగా మారిన డాక్టర్ కొమ్మిని స్వర్ణకుమారి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వైద్యో నారాయణో హరిః అన్న సూక్తిని నిజం చేస్తూ, ఖమ్మం నగరంలోని రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాల మరో అద్భుత విజయానికి వేదికైంది. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొమ్మిని స్వర్ణకుమారి అరుదైన శస్త్రచికిత్సలు చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారు.తాజాగా ఒకే నెలలో వరుసగా ముగ్గురు మహిళలకు గర్భసంచి లోని గడ్డలను (Fibroids) విజయవంతంగా తొలగించి మృత్యువు అంచుల నుండి కాపాడారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మేడదపల్లి గ్రామానికి చెందిన బండ్ల ఉప్పలమ్మ భర్త ఉపేంద్రయ్య గత కొంతకాలంగా కడుపులో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నారు.అనేక ఆసుపత్రుల చుట్టూ తిరిగినా,భారీ ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్ అని చెప్పడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల వెనకడుగు వేశారు. చివరకు రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాలలోని డాక్టర్ స్వర్ణకుమారిని సంప్రదించారు.వైద్యులు వెంటనే రక్త పరీక్షలు,స్కానింగ్ నిర్వహించగా,ఉప్పలమ్మ గర్భసంచిలో పెద్ద గడ్డలు ఉన్నట్లు నిర్ధారించారు.పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, డాక్టర్ స్వర్ణకుమారి అత్యంత చాకచక్యంగా శస్త్రచికిత్స నిర్వహించి ఆ గడ్డలను తొలగించారు. ప్రస్తుతం రోగి క్షేమంగా ఉన్నారు.డాక్టర్ కొమ్మిని స్వర్ణకుమారి మాటల్లో..ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, "గర్భసంచిలో వచ్చే ఈ గడ్డలను వైద్య పరిభాషలో ఫైబ్రాయిడ్స్ (Fibroids) అంటారు.ఇవి ఏ వయసులోనైనా రావచ్చు. సరైన సమయంలో గుర్తించకపోతే ప్రాణాపాయం కలిగే అవకా శం ఉంటుంది. సాధారణంగా మెట్రో నగరాల్లో ఇటువంటి ఆపరేషన్లకు రూ. 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చవు తుంది. కానీ,సామాన్యులకు, నిరుపేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మా ఆసుపత్రిలో కేవలం రూ. 20,000 నుండి 22,000 కే (మెడిసిన్ మరియు 7 రోజుల ఆసుపత్రి ఖర్చులతో కలిపి) ఈ ఆపరేషన్ చేస్తున్నాము" అని తెలిపారు.

**పేషెంట్ల కృతజ్ఞతలు**

తక్కువ ఖర్చుతో ప్రాణాలు కాపాడిన డాక్టర్ స్వర్ణకుమారి ని రోగులు మరియు వారి బంధువులు వేనోళ్ల కొనియాడుతున్నారు. "మా పాలిట మీరు దేవతలా కనిపించారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు.డాక్టర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇంకా మరెందరో పేదవారికి అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్న రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాల బృందాన్ని, డాక్టర్ స్వర్ణకుమారి ని పేషెంట్ తాలూకా బంధువులు అభినందించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



**కల్లూరు ఏప్రిల్. 01 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కనకగిరి శివాలయం నందు శ్రీ కోనందుల రాధాకృష్ణన్ నాయర్ గురుస్వామి చే అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ధూప దీప నైవేద్య పంచామృతాలతో కల్లూరు ఎస్సై హరిత చేతుల మీదుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక ప్రత్యేక అభిషేక, పూజ. కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కౌన్సిలర్లు,గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, బీరవెల్లి మాధవ్, పెడకంటి రామకృష్ణ, కమిటీ సభ్యులకు, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహా రావులను, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు, కౌన్సిలర్లు, పెడకంటి రామకృష్ణ, ఖమ్మంపాటి వీరస్వామి, బొడ్డు తిరుపతిరావు గౌడ్ మరియు కనకగిరి శివాలయం అర్చకులు కరిఆవుల తిరుపతి రావు, కమిటీ సభ్యులు మల్లాది బసవయ్య, కాటేపల్లి రజనీకాంత్, నల్లగట్ల మారయ్య,సంగెపు రామకృష్ణ, కంచ పోగు ఉపేంద్ర మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ పుట్టినరోజు ఘనంగా జరిపిన - డాక్టర్ కోరిపల్లి



**ఖమ్మం ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** తెలంగాణ సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జయంతి వేడుకలను ఖమ్మం ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో తెలంగాణ దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం సంక్షేమం కోసం కృషి చేస్తున్న మంత్రి లక్ష్మణ్ సేవలను కొనియాడారు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేసిన నాయకుడికి తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని సోనియాగాంధీ అట్లూరి లక్ష్మణ్ను గుర్తించి మంత్రివర్గంలోకి తీసుకోవడం జరిగిందన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగాలు చేసిన నాయకుడని తెలియజేశారు మాదిగ సామాజిక వర్గం నుండి మంత్రి కావటం మాదిగ జాతికి గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో సభకు హాజరైన వారందరూ సీట్లు పంచుకున్నారు పగిడి మొక్కల విజయ్ కుమార్ పురుగంటి దశరథ దుబాయ్ శ్రీను రైల్వే ఉద్యోగి వెంకన్న మాదిగ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి జంగం వెంకయ్య మాదిగ ఖమ్మం నగర నగేష్ గోపిరాజు తదితరులు పాల్గొన్నారు

## భరణిపాడు గ్రామంలో ముత్యాలమ్మ వార్షికోత్సవం

- అన్నదానం ఏర్పాటు చేసిన కమిటీ



**వేంసూరు ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలం భరణిపాడు గ్రామంలో ముత్యాలమ్మ వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ సంవత్సరం కూడా భక్తులు ముత్యాలమ్మ అమ్మవారికి పూజలు చేశారు అనంతరం కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి గ్రామంలో ప్రజలు మరియు చుట్టూ ప్రక్కల ప్రాంతాలవారు కూడా విరివిగా హాజరు అయ్యారు గొప్పగా నిర్వహించిన కమిటీ సభ్యులు బొంతు మోహనరావు మందపాటి మహేశ్వరరెడ్డి బొంతు రామారావు మందపాటి శ్రీధర్ రెడ్డి మేడ వెంగళారావు మేడ వెంకటేశ్వరరావు కూరపాటి నాని మందపాటి వెంకటరెడ్డి కూరపాటి చెన్నారావు చాలా ఘనంగా నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

# నాణ్యతకు నమ్మకానికి శ్రీ లక్ష్మీ నారాయణ ఆయిల్ స్టోర్స్

- ఆరోగ్యాన్ని పంచిచ్చే ప్రకృతి సిద్ధమైన 'శ్రీ లక్ష్మి నారాయణ ఆయిల్ స్టోర్స్'







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

నేటి యాంత్రిక జీవనంలో కల్తీ నూనెలతో ఆరోగ్యం దెబ్బతింటున్న తరుణంలో,వినియోగదారులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నూనెలను అందించడమే లక్ష్యంగా ఖమ్మం ఇంద్రనగర్ లో శ్రీ లక్ష్మీ నారాయణ ఆయిల్ స్టోర్స్ సేవలు అందిస్తోంది. పురాతన పద్ధతిలో,ఎటువంటి రసాయనాలు లేకుండా తయారు చేసే కట్ట గానుగ (చెక్క గానుగ) నూనెలు ఇక్కడ లభించ డం విశేషం.సహజ సిద్ధమైన తయారీ విధానంమా వద్ద పాతకాలపు పద్ధతిలో కట్ట గానుగను ఉపయోగించి నూనెలను తీయడం జరుగుతుంది. దీనివల్ల నూనెలోని సహజ పోషకాలు, విటమిన్లు,రుచి ఏమాత్రం కోల్పోకుండా వినియోగదారులకు అందుతాయి. ముఖ్యంగాస్వచ్ఛమైన పల్లీ నూనెఆరోగ్యకరమైన నువ్వుల నూనెసుగంధ భరిత కొబ్బరి నూనెఅందుబాటులో ఉన్నాయి.మీ కళ్ళ ముందే నూనె తయారీవినియోగదారుల నమ్మకానికి పెద్దపీట వేస్తూ, మీరు స్వయంగా తెచ్చుకునే దినుసులను కూడా మేము గానుగ పట్టి ఇస్తాము.మీరు తెచ్చే శనగలు,నువ్వులు,పల్లీలు,కొబ్బరి చిప్పలు, వివిధ రకాల ధాన్యాలను మా మిల్లులో నాణ్యంగా ఆడించి,తాజా నూనెను మీకు అందిస్తాము.ఇది పూర్తిగా మీ పర్యవేక్షణలో జరగడం వల్ల నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు.సరసమైన ధరలు -నాణ్యమైన సేవలుమార్కెట్ ధరలతో పోల్చితే ఎంతో సరసమైన ధరలకు నాణ్యమైన నూనెలను అందించడం మా ప్రత్యేకత. సామాన్యులకు సైతం స్వచ్ఛమైన నూనెను అందుబాటులోకి తేవడమే మా ఉద్దేశం.పూజా సామాగ్రినూనెలతో పాటు భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల పూజా సామాగ్రి కూడా మా వద్ద హోల్ సేల్ ధరలకే లభించును. నిత్య పూజలు, శుభకార్యాలకు కావలసిన వస్తువులు ఒకే చోట దొరకడం వినియోగదారులకు ఎంతో వెసులుబాటుగా ఉంటుంది.సంప్రదించాల్సిన వివరాలునాణ్యతకు మారుపేరైన మా స్టోర్స్ ను సందర్శించి, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.శ్రీ లక్ష్మి నారాయణ ఆయిల్ స్టోర్స్ డోర్ నెంబర్: 15-5-16ప్రాంతం: ఇంద్రనగర్ 2వ లైన్,ఖమ్మం.ఫోన్ 9502136224 ఆరోగ్యమే మహాభాగ్యం - స్వచ్ఛమైన కట్ట గానుగ నూనెలను వాడండి, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండండి.

# పన్ను వసూళ్లలో కొంగర, రాజారాం పేట నూరు శాతం

- కార్యదర్శులను అభినందించిన అధికారులు, సర్పంచ్లు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 1ప్రజా జ్యోతి** :పన్నుల వసూళ్లలో నేలకొండపల్లి మండలం 95 శాతం వరకు సాధించగా... రెండు పంచాయతీలు నూరు శాతం సాధించాయి. లక్ష్యం ను చేరుకున్న పంచాయతీ కార్యదర్శు లను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మండలం లోని రాజారాంపేట పంచాయతీ మొత్తం జనాభా-503, పక్కా గృహాలు-119, వార్డులు 8 ఉన్నాయి. కాగా... ఈ ఏడాది రూ.33,672 ఇంటి పన్నుల లక్ష్యం ను సాధించారు. నూరు శాతం వసూలు చేసి ఆదర్శంగా నిలిచారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ కృషి తో పాటు స్థానిక పంచాయతీ సర్పంచ్ రాయపూడి రామారావు సహకారంతో నూరు శాతం వసూలు చేసి ఆదర్శంగా నిలిచారు. అదే విధంగా కొంగర గ్రామ పంచాయతీ మొత్తం జనాభా 506, 140 ఇళ్లు, 8 వార్డులు ఉన్నాయి. వీరి పన్నుల లక్ష్యం రూ.62,000 లను సాధించి లక్ష్యం ను చేరుకున్నారు. కార్యదర్శి రాంబాబు విజయవంతంగా వసూలు చేశారు. ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శు లను ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ, పంచాయతీ సర్పంచ్ లు రాయపూడి రామారావు, కృష్ణకుమారి లను అభినందించారు. ఇదే స్ఫూర్తిని మరింత ముందుకు కొనసాగించాలని సూచించారు.

# ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- కరపత్రాల పంపిణీలో మేకల మల్లిబాబు యాదవ్



**సింగరేణి,ఏప్రిల్ 01,ప్రజా జ్యోతి:** బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామని,మన హక్కులు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లీ బాబు యాదవ్ అన్నారు.అఖిల భారత యాదవ మహాసభ,జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ఐదో తారీకున రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో జరగబోయే యాదవ్ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్నీ దిగ్విజయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు. బుధవారం సింగరేణి మండల కేంద్రం లోని బస్టాండ్ కేంద్రంలో సన్మాన కార్యక్రమ కరపత్రమును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన యాదవ కులం రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి పోతున్నామని అన్నారు. రాజకీయంగా తెలంగాణలో దాదాపు 18 శాతం ఉన్న యాదవులకు బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న తమకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామన్నారు. మన హక్కులు సాధించుకోవాలంటే పార్టీలకతీతంగా మన పిల్లల భవిష్యత్తు కొరకు అభివృద్ధి కొరకు ఏకతాటిపై ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని గుర్తు చేశారు.జిల్లాలోని యాదవ సంఘం నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్లు,కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,డైరెక్టర్లు,ప్రభుత్వ ఉద్యోగులు,మేధావులు, విద్యార్థులు,సామాజిక కార్యకర్తలు తప్పనిసరిగా భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరపతిరావు, అడ్డగోడ ఐలయ్య,మారబోయిన రాము,దేగల ఉపేందర్,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్,బచ్చలకూరి నరేష్, జంగ నరేష్,చెవుల లక్ష్మీనారాయణ,ఇమ్మడి సీత, దేగల సైదులు,రాబోతు నరసింహా,గోసి రమేష్, పాలిక వీరస్వామి,ఎనిక రవి,గడ్డం వెంకటేశ్వర్లు,బోళ్ల రమేష్,కడారి వెంకట్,మేకల కుమార్,గడ్డమీది శ్రీను, తోకల సాయి,మేకల హరీష్,జంగ మధు,ఏర్నాగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ చొరవతో గేటు కారేపల్లిలో చేతిపంపు ఏర్పాటు

- ఎంపీపీ నిధులతో మంజూరు.



**కారేపల్లి, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి:** వేసవి ఎద్దడిని తట్టుకునే విధంగా గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఎంపీపీ నిధుల నుండి నూతన హ్యాండ్ బోర్ ఏర్పాటు చేసి చేతిపంపును ఏర్పాటు చేసిన గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించి, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే ప్రదేశంలో ఈ హ్యాండ్ బోర్, చేతిపంపును ఏర్పాటు సేసా మన్నారు . వేసవి కాలంలో తాగునీటి కొరతను తగ్గించడంలో ఈ బోర్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు తెలిపారు.సమస్యను వెంటనే గుర్తించి స్పందించిన సర్పంచ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల అవసరాలను తీర్చే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎస్. నరేందర్, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు భూక్య రమేష్, గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి నరసయ్య, సపావట్ అప్పయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలి

- ఎంపీడీవో పి శ్రీనివాసరావు.



**కారేపల్లి, ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఇప్పటివరకు చేపట్టిన,చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని అన్నారు.మండల స్థాయి సమావేశం ఈనెల 16వ తారీఖున నిర్వహించబడుతుందన్నారు.ఈ గ్రామ సభలను రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించి సభను ప్రారంభించాలని అన్నారు.గ్రామ సభలో సర్పంచ్ తో పాటుపాలకవర్గం,అధికారులు,ప్రజలు హాజరవ్వాలని సూచించారు.ఈ సభలో సీఎం సందేశాన్ని చదివి వినిపించి ప్రభుత్వం సాధించిన విజయాలు,ఆరు గ్యారెంటీల పై అవగాహన కల్పించి, పథకాలకు అర్హులను గుర్తించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల కోసం ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసి పరిష్కారాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,సూపరిండెంట్ ఎమ్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గురవమ్మ జాతర ప్రారంభం

- జాతర నిర్వాహ కమిటీ సభ్యులు



**కారేపల్లి, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గురవమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నేడు గురువారం నుంచి ప్రారంభమై ఏడవ తారీఖు వరకు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడుతుందని జాతర నిర్వాహక కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. వారి సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధతో జరిగే ఈ జాతరకు జిల్లా నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వారి ముక్కులు తీసుకుంటారు కోరిన కోరికలు తీర్చే తల్లిగా గురమ్మ తల్లిని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించి వారి మొక్కలు చెల్లించుకుంటారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవాలలో పాల్గొని జాతరను విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## కష్టజీవుల వ్యతిరేకి మోడీ



**కారేపల్లి, ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి:** ఈ దేశానికి సంపద సృష్టించి, కోట్లాదిమంది అన్నార్తుల ఆకలి తీర్చే, ఈ మానవాళికి కావలసిన సరుకులను ఉత్పత్తి చేసే కష్టజీవులందరికీ వ్యతిరేకమైనది మోడీ ప్రభుత్వమని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర అన్నారు. బుధవారం కార్మిక కర్షకులకు వ్యతిరేకమైన చట్టాలను అమలు జరుపుతున్న ఏప్రిల్ 1 రోజున "బ్లాక్ డే" గా భారత శ్రామిక వర్గం జరుపుకుంటున్నదని దీనిని అలా జరుపుకునే విధంగా చేసినది కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని కే నరేంద్ర పేర్కొన్నారు. బ్లాక్ డే సందర్భంగా సింగరేణి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేసి మండల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె నరేంద్ర మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకమైన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయనున్నదని ఇది కార్మికులకు కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కార్పొరేట్ శక్తులకు లైసెన్స్ వంటిదని విమర్శించారు. ఈ బిల్లును వెంటనే రద్దు చేసి రైతుల్ని కాపాడాలని కె నరేంద్ర డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆరెల్లి శ్రీరాములు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనగ రాంబాబు,గజ్జల శీను, ఉపేందర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుగులోత్ శ్రీను, కోటయ్య,బాబు, రైతులు కల్తి భద్రయ్య, వాంకుడోత్ బాబురావు పాల్గొన్నారు.

## నేడు కల్లూరు మండలంలో గ్రామ సభలు సిద్ధం ఎంపీడీవో



**కల్లూరు, ఏప్రిల్ 01: ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో జరగనున్న గ్రామసభల ఏర్పాట్లపై ఎంపిడిఓ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామసభలకు ప్రత్యేక అధికారులన నియమించడం జరిగింది. ప్రభుత్వ పథకాలు ముఖ్యంగా రైతు భరోసా, ఫించన్లు, గృహజ్యోతి, సన్నకలకు బోనస్, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి పథకాలపై గ్రామసభల్లో వివరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ బ్రహ్మేశ్వర్, సిడిపివో నిర్మల జ్యోతి, ఏఈలు, ఏవో, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఎమ్మెల్సీ విజయశాంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం 58 వడివిజన్ బీసీ కాలనీలో తెలంగాణ ఉద్యమకారిని పోతురాజు రమాదేవి అధ్యక్షతన ఉద్యమకారులకు న్యాయం చేయాలని నినదించిన విజయశాంతి చిత్రపటానికి ఈరోజు భారత రాష్ట్ర సమితి మహిళా ఉద్యమ నాయకులు ఖమ్మంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీల స్కీం లో భాగంగా ఆరవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారులకి 250 చదరపు గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కల్పిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇంతవరకు వాగ్దానాలు నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు కానీ ఉద్యమకారుల ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని విజయశాంతి గళం విప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, కుమారి ,బొడ్డు గ్లోరీ కూరపాటి విజయ మహిళా నేతలు విజయశాంతి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మహిళలు లలిత,నాగలక్ష్మి ,నాగమణి ఉమా జమున ,సంధ్య ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాశీకి పోయిన తిరుపతిరావు కారు ప్రమాదంలో దుర్మరణం

- పుణ్యానికి పోతే.. మృత్యువు
- ఎదురయింది..
- వైరా అనుమాన్ బజార్ దుఖః సాగరంలో మునిగింది





**ఖమ్మం వైరా: ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** వైరా మున్సిపల్ పరిధిలోని అనుమాన్ బజారుకు చెందిన బండారు తిరుపతి రావు (57) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆయన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడి చైర్మన్, వైస్ చైర్మన్గా పదవులు నిర్వహించారు. శనివారం వైరా నుండి 60 మంది బృందంగా ఏర్పడి కాశీకి బయలుదేరారు. ఆదివారం మొత్తం ప్రయాణం జరిగిన అనంతరం సోమవారం తెల్లవారుజాముకి అహ్మదాబాద్ చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు సేదతీరి ఉదయం త్రివేణి సంగమం నదులలో స్నానం ఆచరించి తర్వాత కాశీకి బయలుదేరుదామని అనుకున్నారు. కిరాయి ఆటోల్లో, కారులో వాహనానికి ఐదుగురు చొప్పున బయలుదేరారు. ఈ క్రమంలో తిరుపతిరావు ఎక్కిన కారు యూటర్న్ తీసుకుంటుండగా ఎదురుగా వేగంగా వచ్చిన మరో కారు ఢీకొట్టడంతో పక్క సీట్లో కూర్చున్న తిరుపతిరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయాలు తీవ్రంగా ఉండటంతో అక్కడి నుండి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులు వైద్యం చేసినప్పటికీ ఫలించకపోవడంతో మంగళవారం రాత్రి తిరుపతిరావు కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హటాహుటీన అహ్మదాబాద్ చేరుకొని ఆయన భౌతిక గాయాన్ని వైరా అంబులెన్స్ లో తీసుకొచ్చారు. పట్టణంలో ఊరేగింపు నిర్వహించిన తర్వాత అంత్యక్రియలు చేశారు. తిరుపతిరావు భౌతిక గాయం వైరా చేరుకున్న సమయంలో ప్రజలు పెద్ద ఎత్తున చివరి చూపు కోసం ఎగబడ్డారు. తిరుపతిరావుకి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. భార్యాపిల్లల రోదనలు సూపర్లను కంటతడి పెట్టించాయి. పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్టుగా అక్కడున్న వారందరూ కంటతడి పెడుతూ దుక్కించారు. కుటుంబ సభ్యులు బంధువులు రోధనలతో అనుమాన బజార్ విషాదంలో మునిగింది. తిరుపతిరావు మరణ వార్త తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ డాక్టర్ల చైర్మన్, డాక్టర్ కాపా మురళీకృష్ణ తిరుపతి రావు భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు కౌన్సిలర్లు బోర్ర ఉమాదేవి, తిరుపతి శ్రీను కాంగ్రెస్ నాయకులు వేముల రత్నాకర్, ఏడుకొండలు, కారుకొండ బోసు, అప్పం సురేష్, నాగేశ్వరావు ఉన్నారు.

## వేంసూరులో మానవత్వానికి నిదర్శనం – సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

**వేంసూరు, ఏప్రిల్ 1:ప్రజాజ్యోతి** గ్రామ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, వేంసూరు గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన తండ్రి శంషుద్దీన్ వర్ధంతి సందర్భంగా కే ఎమ్ ఎల్ డి ట్రస్ట్(కమాలుద్దీన్ & శంషుద్దీన్) ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు, కంటి చుక్కలు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను ఖమ్మం తరలించి, ఉచిత ఆపరేషన్లకు ఏర్పాట్లు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల చంద్రశేఖర్, కరుణాకర్ రెడ్డి, గడిపర్తి శ్రీను, మల్లెల్లి నరసింహ స్వామి, బిట్ర మధు, వైద్యుల బృందం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం భవిష్యత్తులో కూడా కే ఎమ్ ఎల్ డి (కమాలుద్దీన్ & శంషుద్దీన్) ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.






## యస్.బి.ఐ.టి. ఆధ్వర్యంలో వృద్ధ, అనాధ, మానసిక వికలాంగ ఆశ్రమాలలో అన్నదానం

స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం "ఆరోహన్ – 2026" లో భాగంగా ఖమ్మం నగరంలోని పలు వృద్ధ, అనాథ, మానసిక వికలాంగ గృహాలలో బుధవారం అన్నదానం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు విద్య, సాంకేతికత, కళాత్మక వేడుకలతో పాటు సేవాగుణం అలవర్చుకొనే క్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యాదానం ద్వారా మానసికంగా సంతృప్తి చెందుతున్నప్పటికి అన్నదానం ద్వారా ఆత్మ సంతృప్తి చెందుతున్నట్లు అభిప్రాయపడ్డారు. వారి ప్రేమ మరియు పరామర్శతో జీవితంలో మర్చిపోలేని అనుభూతిని ఆస్వాదించినట్లు తెలిపారు. వివిధ ఆశ్రమాలను సందర్శించి వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా తమ సమస్యలను మరచిపోయి వారి ఆనందంలో మమేకమైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. సామాజిక భాధ్యతలో సేవా కార్యక్రమాలు ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్తులను చేయడం ద్వారా వారికి సేవాగుణంతో పాటు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో బల్లేపల్లిలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి బ్రదర్స్, కరుణగిరిలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి సిస్టర్స్, అల్లీపురంలోని దైవకృప ఆశ్రమం, ముస్తాఫనగర్‌లోని దుర్గాభవాని వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆరోహన్ – 2026 లో భాగంగా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో భాగమైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, కోఆర్డినేటర్ ఖాసిం పాషా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

